క్లుప్తంగా

సహస్ర కుంకుమార్చన



నవదుర్గాదేవి మండపంలో కుంకుమార్చన పూజలో భక్తులు

చీపురుపల్లి రూరల్(గరివిడి): దుర్గాదేవి నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా గరివిడి పట్టణం లోని గర్భాంరోడ్డు కూడలిలో నెలకొల్పిన దుర్గాదేవి మండపంలో అమ్మవారికి శుక్ర వారం సహస్రకుంకుమార్చన పూజలను ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సం ఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీక రించారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభం



ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పిస్తున్న ఉద్యానవనశాఖ అధికారి అనూష

మెరకముడిదాం: ఆయిల్‌పామ్ సాగుతో రైతు లకు అధిక లాభాలు వస్తాయని, తోటల్లో అం తర పంటలు సాగచేయడం వల్ల మరికొంత ఆదాయం సమకూరుతుందని చీపురుపల్లి ఉద్యానవన శాఖాధికారి ఎం.అనూష తెలి పారు. గరుగుబిల్లి గ్రామంలోని రైతుసేవా కేం ద్రంలో రైతులకు పలు రకాల ఉద్యానవన పం టలపై అవగాహన కల్పించారు. ఎకరా ఆయిల్ పామ్ సాగుచేస్తే రూ.29 వేలు రాయితీ వస్తుం దన్నారు.

సైకిల్ వితరణ



విద్యార్థినికి సైకిల్ అందజేస్తున్న సుధాకర్, గ్రామపెద్దలు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలం లోని అర్తమూరు గ్రామానికి చెందిన కిల్లాని దేవి అనే పేద విద్యార్థినికి శ్రీ విజయగౌరీ యువజన సేవా సంఘం సభ్యులు సైకిల్‌ను శుక్రవారం వితరణగా అందజేశారు. విద్యార్థిని పాఠశాలకు వెళ్లేందుకు వీలుగా సైకిల్ అందజే సినట్టు సంఘ అధ్యక్షుడు పి.సుధాకర్ తెలి పారు.

మహాలక్ష్మిగా కనకమహాలక్ష్మి



మహాలక్ష్మి అలంకరణలో కనకనమహాలక్ష్మి, మానసాదేవి నాగశక్తి అమ్మవారు

చీపురుపల్లి: దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగం గా పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారు, రామలింగాపురం పరిసరాల్లో ఉన్న మానసాదేవీ నాగశక్తి అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవా ర్లకు భక్తులకు ప్రత్యేక పూజలు చేశారు.

రూ.1.17లక్షలకు లడ్డూ ప్రసాదం కైవసం




వేలంపాటలో కైవసం చేసుకున్న లడ్డూ ప్రసాదంతో భక్తుడుగణేష్

వేపాడ: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మం డలంలోని బానాది గ్రామంలో స్థానిక గురుభ వానీ నక్క వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్ర వారం అంబులం పూజ ఘనంగా నిర్వహిం చారు. పూజల అనంతరం దుర్గామాతకు నైవే ద్యంగా సమర్పించిన లడ్డూ ప్రసాదానికి వేలం వేశారు. వీలుపర్తి గ్రామానికి చెందిన భక్తుడు మైచర్ల గణేష్ రూ.1.17 లక్షలకు లడ్డూ ప్రసాదం కై వసం చేసుకున్నారు. అంబులం పూజలో బానాది,బల్లంకి, ఎం.శింగవరం,వేపాడ,వల్లం పూడి,పోతంపేట,ఎన్.కె.ఆర్.పురం, తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

తేలని పంచాయితీ

- ప్రత్యేక పంచాయతీ కోసం పట్టుబడుతున్న సీతంపేట గ్రామస్తులు
- సీతంపేట జనాభా 3,230
- ఇళ్లు: 992
- రైస్‌కార్డులు: 997
- ఓటర్లు: 2,272



సీతంపేట గ్రామం

శంగవరపుకోట:

నియోజకవర్గ ప్రధాన కేంద్రం, మేజర్ పం చాయతీ అయిన ఎస్.కోటలో శివారు గ్రామం సీతంపేట తీరు 'విగ్రహం పుష్టి...నైవేద్యం నష్టి' అన్న సామెత చందాన తయా రైంది.1945కి ముం దు ఎస్.కోట పంచాయతీ ఆవిర్భావం నుంచి నేటి వరకు సీతంపేట ఎస్.కోట పంచాయతీ శివారు గ్రామంగానే మనుగడ సాగిస్తోంది.పేరుకు పెద్ద పంచాయతీలో ఉన్నా.. అభివద్ధిలో మాత్రం అధ మంగానే ఉంది. ఇటీవల సీతంపేట గ్రామస్తులు తమ గ్రామాన్ని ఎస్.కోట పంచాయతీ నుంచి వేరు చేసి ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలని కోరుతూ మండల స్థాయి నుంచి జిల్లా కలెక్టర్, డిప్యూటీ సీఎం వరకు వినతిపత్రాలు అందజేశారు.మేజర్ పంచాయతీ పాలకవర్గంపై ఒత్తిడి చేసి ప్రత్యేక తీర్మానమూ చేయించారు. మూడువేల పైచిలుకు జనాభా, రెండువేల పైచిలుకు ఓటర్లు, రెండు వార్డు లు, ఒక ఎంపీటీసీ సెగ్మెంట్ ఉన్న సీతంపేటను పం చాయతీగా గుర్తించాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉంది.

పట్టించుకోవడం లేదంటూ మండిపాటు

రాజకీయ పార్టీలు, నేతలు ఏనాడూ తమ గ్రామా భివృద్ధి పట్టించుకోలేదని సీతంపేట గ్రామస్తులు మండిపడుతున్నారు. మంచినీళ్లు, డ్రైన్లు, కుళాయి లు, మరుగుదొడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సౌకర్యాల కోసం ఏళ్లతరబడి ప్రాదేయపడాల్సి వస్తోందని గ్రామస్తులు అంటున్నారు. వచ్చిన నిధు లు, ఆదాయం అంతా ఎస్.కోటకే పరిమితం కావ డంతో తమ గ్రామంలో అభివృద్ధి గగనమైపోయిం దని వాపోతున్నారు. ఎస్.కోట పంచాయతీ పీఠాన్ని ఎక్కాలంటే మాత్రం సీతంపేటను పట్టాల్సిందే. పంచాయతీ ఏలికలను నిర్ణయించడంలో కీలకమైన సీతంపేట ప్రత్యేక పంచాయతీగా వేరైతేనే అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యక్ష ఉద్యమానికి సిద్ధమని గ్రామస్తులు చెబుతున్నారు.



కలెక్టర్ గ్రీవెన్స్‌లో వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు(ఫైల్)



సీతంపేటను పంచాయతీగా ప్రకటించాలని తీర్మానం చేస్తున్న ఎస్.కోట మేజర్ పంచాయతీ పాలకవర్గం

ఎలాంటి ప్రయోజనం లేదు



మేజర్ పంచాయతీలో ఉన్నా మన్న భావనే తప్ప మా గ్రామా నికి ఎలాంటి ప్రయోజనం లేదు. నిధులు ఇవ్వరు, అభివృ ద్ధి పనులు చెయ్యరు. మేజర్ పం చాయతీ చైర్ కోసం మాఊరు వస్తారు. ఉపసర్పంచ్ పదవి కూడా సీతంపేటకి ఇవ్వరు. గ్రామంలో పను లు కావాలంటే దేహీ అని ప్రాదేయపడాల్సి వస్తోం ది. సీతంపేటను ప్రత్యేక పంచాయతీగా ప్రకటిం చాలి.

– చింతల సత్యవతి, వార్డు మెంబర్, సీతంపేట గ్రామం

వేరైతేనే అభివృద్ధి సాధ్యం



ఎస్.కోట పంచాయతీ నుంచి వేరై తేనే మాగ్రామ అభివృద్ధి సాధ్యం. ఏ నిధులు మావరకూ రానివ్వరు. అభివృద్ధి ఊసెత్తరు. చిన్న చిన్న పనుల కోసం నెలల తరబడి తిరాగాల్సి వస్తోంది. ఇంతకన్నా తక్కువ జనాభా ఉన్న గ్రామాలు పంచాయతీలుగా ఉన్నాయి.రాజకీ యాలకు అతీతంగా అంతా తమ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు సహకరించాలి.

– ఎలమంచిలి రామసత్యం, సీతంపేట

బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న అవినాష్, తదితరులు

జామి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డితో పాటు సినీనటుడు మెగాస్టార్ చిరం జీవిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నంద మూరి బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలని వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అల్లు అవినాష్ డిమాండ్ చేశారు. శాసనసభలో గురు వారం బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ, ఆయనకు సద్బుద్ధిని ప్రసాదించాలని, ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ మండల కేం ద్రం జామిలో అంబేడ్కర్ విగ్రహానికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అవినాష్ మాట్లాడుతూ సభామర్యాదలు పాటిం చకుండా, సభలో లేని వ్యక్తులపై బాలకృష్ణ అసందర్భంగా, పరుష పదజాలంతో అసభ్యక రంగా మాట్లాడిన తీరు చూసి ప్రజలు ఆయన్ని ఛీకొడుతున్నారని అన్నారు. సినీఇండస్ట్రీకి పెద్ద దిక్కుగా ఉన్న చిరంజీవి గురించి వాడు, వీడు, ఎవడు,నాన్సెన్స్ అంటూ సభ్యత లేకుండా మాట్లాడారని, ఇది పద్ధతి కాదని అన్నారు. చిరంజీవికి జరిగిన అవమానంపై ఆయన తమ్ముడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పం దించాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమం త్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచితంగా బాలకృష్ణ మాట్లాడడం చూస్తుంటే ఆయన మానసిక పరిస్థితి సరిగా లేదని అనిపిస్తోంద న్నారు. బాలకృష్ణపై ప్రభుత్వం తక్షణమే చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయా లు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలని అన్నారు. మండల వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు మడతల సంతోష్, ఎంపీటీసీ సూరిదేముడు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పాక రామచంద్రుడు ,తదితరులు పాల్గొ న్నారు.

ఆకట్టుకునేలా 'యథార్థ గాథ'



పాటను రిలీజ్ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు శిరీష, తదితరులు

చీపురుపల్లి: ఓ ఉపాధ్యాయుడు ప్రేమ కోసం గతి తప్పి జీవితాన్ని పాడు చేసుకోవడం ఇతి వృత్తంగా శ్రీనురూపా క్రియేషన్స్ చిత్రీకరించిన యథార్థ గాథ పాటను జెడ్పీటీసీ సభ్యురాలు వలిరెడ్డి శిరీష, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు శుక్రవారం రిలీజ్‌చే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గరివి డికి చెందిన లెక్కలు మాస్టారు సత్యంకు సంబంధిం చిన యథార్థ ప్రేమ గాథను చక్కగా చిత్రీకరించిన యూనిట్‌కు అభినందనలు తెలిపారు. ఈ పాట ద్వారా సమాజంలో యువతకు చక్కని సందేశాన్ని పంపించారని చెప్పారు. ప్రేమ పేరుతో తల్లిదండ్రు లకు శోకాన్ని మిగిల్చుతూ సొంత జీవితాలు నాశనం చేసుకుంటూ తెరకెక్కిన పాట అందరినీ ఆకట్టుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, ప్రభాత్, డైరెక్టర్ రాగోలు శ్రీనివాసరావు, నటీనటులు చరణ్, అపూర్వ, తదిత రులు పాల్గొన్నారు.

పర్యావరణ ఆరోగ్య పరిజ్ఞానం అవసరం

- జనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు కృష్ణయాజీ



అవగాహన కల్పిస్తున్న జనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు కృష్ణయాజీ

చీపురుపల్లి: సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికీ పర్యా వరణ ఆరోగ్య పరిజ్ఞానం అవసరం జనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు డా.ఎం.వి.కృష్ణయాజీ చెప్పారు. ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్స వాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీనివాసా జూనియర్ కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణంపై ప్రతిఒక్కరూ అవగా హన పెంచుకోవాలన్నారు. పర్యావరణం బాగుం టేనే ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చన్నారు. జీవన, నైతిక విలువలతో కూడిన విద్య నేటి సమా జానికి అవసరమని చెప్పారు. లక్ష్య సాధనలో భాగంగా తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థుల ఆలోచన విధానం ఉండాలని సూచిం చారు. యువత శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాల న్నారు.

అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎ.ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి డా.మిరియాల కృష్ణారావు, ప్రతినిధులు షణ్ముఖ రావు, జానీ, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్లపై అప్రమత్తంగా ఉండండి



వరి పంటను పరిశీలిస్తున్న ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త లక్ష్మణ్

గజపతినగరం: వరి పంటను కాండం తొలిచే పురుగు, కుళ్లు తెగులు, పాడతెగులు నాశనం చేస్తు న్నాయని, అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు లక్ష్మణ్,స్వాతి సూచిం చారు. మండలంలోని డోళపాలెం గ్రామంలో రైతు లు సాగు చేస్తున్న ఎంటీ యూ–1121రకం వరి పంటను శుక్రవారం పరిశీలించారు.పొడతెగు లు,కుళ్లు తెగులు,కాండం తొలిచే పురుగుల నివార ణకు హెక్సాకొనజోల్ అనే మందును రెండు మిల్లీ లీటర్లను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు చెప్పారు. ఎక్కువగా ముదురు ఆకులు చివరి నుంచి ఎండిపోయి పండు బారిపోయినట్టు కనిపిస్తే పొటాస్ దాతులోపం ఉన్నట్లని తెలిపారు. ఈవిదంగా ఉన్న వరిపంటకు ఎకరానికి 30 కిలోల యూరియాతో పాటు 20కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాషి యం వేయాలని,ఒక వేళ పొటాష్ ఎరువు దొరకక పోతే మల్టీకే పొటాషియం నైట్రేట్ ను 5నుంచి 10గ్రాములను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని వివరించారు.అలాగే సాంబామ సూరీ, సోనా మసూరీ వరి రకాలను తెల్ల దోమ సోకుతోందని, వారణకు ఎసిఫేట్ అనే మందును 300 గ్రాములు లేదా బుప్రోఫెజిన్ అనే మందును పిచికారీ చేయాలని సూచించారు.మండల వ్యవసా యశాఖ అధికారి పి.కిరణ్‌కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి జీఎస్టీపై అవగాహన

మెరకముడిదాం: ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్‌రేట్ తగ్గింపు వల్ల ప్రజలకు కలిగే లాభాలను ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించే సర్వేను నేటి నుంచి ప్రారంభిస్తామని ఎంపీడీఓ గొర్లె భాస్కరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీఎస్టీ చాంపియన్ నాయకత్వంలో మండల, సచివాలయ సిబ్బందిని కమిటీలుగా నియమించామన్నారు. నేటి నుంచి అక్టోబర్ 19వ తేదీ వరకు జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

బూత్ కమిటీల మండల అధ్యక్షుడిగా సామిరెడ్డి



దత్తిరాజేరు: వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీల మండల అధ్యక్షుడిగా పెదకాడ గ్రామానికి చెందిన సామిరెడ్డి లక్ష్మణ్‌ను పార్టీ అధిష్టానం నియమించింది. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లా డారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని కట్టబె ట్టిన పార్టీ అధిష్టా నానికి, గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న లక్ష్మీనరసింహస్వామి

జామి: మండలంలోని కుమరాం గ్రామంలో ఉన్న ఐశ్వర్య లక్ష్మీనర సింహ స్వామి ఆల యంలో ప్రధాన అర్చ కులు వరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యం లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వాతీ నక్షత్రం సందర్భంగా స్వామివారికి పూజలు,అభి షేకాలు చేయడంతో పాటు సుదర్శన హోమం చేశారు. ఆలయం వద్ద మధ్యాహ్నం అన్నదానం చేశారు.

మహిళలకు ప్రత్యేక వైద్యశిబిరం



మహిళలకు ఆరోగ్య జాగ్రత్తలు సూచిస్తున్న డాక్టర్ వేణు

వేపాడ: స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్య క్రమంలో భాగంగా వావిలపాడు గ్రామంలో వేపాడ పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.వేణు ఆధ్వర్యం లో శుక్రవారం మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 132 మందికి వివిధ వైద్య పరీక్షలతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేశారు. అవసరమైన వారికి మందులు అందజే శారు. వైద్యాధికారి మాట్లాడుతూ మహిళలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సర్పంచ్ బీల రాజే శ్వరి, గ్రామపెద్దలు చినబ్బినాయుడు, దేముడు నాయుడు, పంచాయతీ కార్యదర్శి జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏఓ అనూరాధ


దత్తిరాజేరు: రైతులతో పాటు, అన్ని వర్గాల ప్రజలు సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచు కోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి(ఏఓ) అనూరాధ అన్నారు. మండల కేంద్రంతో పాటు భూపాలరాజుపురం, పోరలి గ్రామాల్లో రైతులు, ప్రజలకు సమాచార హక్కు చట్టంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఏ సమాచారమైనా సమాచార హక్కు చట్టం ద్వారా అడిగి తెలుసుకునే హక్కు ప్రతి పౌరుడికీ ఉంద న్నారు. సమాచార హక్కు చట్టం అనేది అన్ని ప్రభుత్వ రంగ సంస్థలకూ వర్తిస్తుందని, పౌరులు అడిగే సమాచారాన్ని తప్పనిసరిగా ఇవ్వాల్సిన బాధ్యత అధికారులు, సంబంధిత శాఖపై ఉంద న్నారు. ఈ చట్టాన్ని అంతా సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. పౌరుడు తనకు కావాల్సిన సమాచారాన్ని ఫోన్ ద్వారా అయినా లిఖితపూర్వ కంగా అయినా తెలుసుకునే అధికారం ఈ చట్టం కల్పించిందని చెప్పారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక కుంకుమ పూజలు



జామి: లొట్లపల్లిలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

జామి: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండ లంలోని లొట్లపల్లి గ్రామంలో దుర్గాదేవి మంటపం వద్ద శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకులు చింతా సూరిబాబు అమ్మవారిని మహాలక్ష్మి దేవిగా అలం కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.



బొండపల్లి: దేవుపల్లిలోని ఆలయంలో శ్రీ మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

శ్రీమహాలక్ష్మిదేవిగా..

బొండపల్లి: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవుపల్లిలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో అమ్మ వారు శుక్రవారం భక్తులకు శ్రీ మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా మహిళ లతో అర్చకులు దూసి శ్రీధర్ శర్మ కుంకుమ పూజలు చేయించారు.

సమతుల ఆహారంతో ఆరోగ్యం



పౌష్టికాహార ప్రదర్శన

గజపతినగరం: గర్భిణులు, బాలింతలు పోషక విలువలతో కూడిన సమతుల ఆహారాన్ని తీసు కోవాలని ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యక ర్తలు సూచించారు. జాతీయ పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని లోగీశ గ్రామంలో గర్భిణులు, బాలింతలు, కిశోరబాలిక లకు పౌష్టికాహారంపై శుక్రవారం అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత,చం ద్రావతి, తదితరులు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఐసీడీఎస్ సిబ్బంది మాట్లా డుతూ మంచి విటమిన్లు,ప్రోటీన్లు లభించే ఆహారంతో పాటు కూరగాయలు,ఆకుకూరలు,పం డ్లు అధికంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండ వచ్చని అన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు



వేపాడ: సోంపురంలో వరిపంటను పరిశీలిస్తున్న ఏఓ స్వాతి,తదితరులు

వేపాడ: సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా వరిపంటలో అధిక దిగుబడులు సాధించవ చ్చని మండల వ్యవసాయ అధికారి(ఏఓ) స్వాతి తెలిపారు.పొలంబడి కార్యక్రమంలో భాగంగా మం డలంలోని సోంపురంలో వరి పంట పొలాలను శుక్రవారం పరిశీలించారు. అనంతరం రైతులతో నిర్వహించిన సమా వేశంలో ఏఓ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన పంటలను పండించడంతోపాటు రైతులను శాస్త్రవేత్తలుగా తయారు చేయడం, అధిక దిగుబడులు సాధించడం, తదితర అంశాలపై 14 వారాల పాటు పొలంబడి కార్యక్రమం నిర్వహించ నున్నట్లు చెప్పారు.

వరి పంటను ఆశించిన ఆకుముడత, దుబ్బు కుళ్లు తెగుళ్ల నివారణ చర్యలను రైతులకు వివరిం చారు. పంటలను పురుగు,తెగుళ్లు ఆశించినప్పుడు యూరియా వాడకం తగ్గించాలని సూచించారు. ఏఈఓ అక్కునాయుడు, వీపీఏ తేజ,తదితరులు పాల్గొన్నారు.

వరిలో కాలిబాటలు తప్పనిసరి

జామి: వరి పంట పొలంలో కాలి బాటలు తప్పనిస రిగా తీసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాల కులు(ఏడీ) బి.భానులత రైతులకు సూచించారు. మండలంలోని ఎం.కె.వలస గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వరిసాగుల ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల నివారణ, ద్రవ రూప జీవన ఎరువుల వినియోగంపై రైతులకు అవ గాహన కల్పించారు. ప్రసుతం వరి పంటను పాము పొడ, అగ్గి తెగులు, ఆకుముడత పురుగు ఆశిం చాయని, నివారణకు పిచికారీ చేయాల్సిన పురుగు మందుల గురించి వివరించారు. ఏఓ పూర్ణిమ, ఏఈఓ షేక్ అహ్మద్, వీపీఏలు షేక్ కరీం, పవన్, తదితరులు పాల్గొన్నారు.



జామి: ఎం.కె.వలసలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీ భానులత